మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :250 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 08-02-2025 పేజీలు :4 వెల : 2రూ

# కౌంట్ డౌన్ షురూ..

## రేవంత్ కేబినెట్ 2.0లో ఉండేదెవరు..?



ఎప్పుడెప్పుడు అని ఎదురు చూస్తున్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. సంవత్సర కాలంగా అప్పుడు ఇప్పుడు అంటూ ఊరిస్తూ వస్తున్న కేబినెట్ ఎక్సాపాన్షన్ సస్పెన్స్‌కు త్వరలోనే ఎండ్ కార్డు పడనుంది.. ఈ అంశం ఇప్పటికే కాంగ్రెస్ హైకమాండ్ కోర్టుకి చేరింది%ా% ఒకటి, రెండు రోజుల్లో లిస్ట్ ఫైనల్ చేయడానికి ఢిల్లీలో వరుస మీటింగ్‌లతో బిజీగా ఉన్నారు సీఎం రేవంత్ డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క . ఏడాది కాలంగా కేబినెట్ విస్తరణపై చాలా మంది సీనియర్లు భారీ ఆశలు పెట్టుకున్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న 6 మంత్రివర్గ స్థానాల కోసం 10 మంది ఎమ్మెల్యేలు పోటీ పడుతున్నారు. ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి వంటి జిల్లాలకు ప్రస్తుతం కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేకపోవడం, మంత్రి వర్గ విస్తరణను మరింత కీలకంగా మారుస్తోంది. విస్తరణలో రేవంత్ మార్క్ తో పాటు, మైనారిటీలకు ప్రాధాన్యత ఇవ్వాలని, యువతకు అధిక అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి ఒక బెర్త్ కచ్చితంగా ఇస్తామని సీఎం ఇప్పటికే హామీ ఇచ్చారు. విస్తరణకు తోడు కొన్ని శాఖల మార్పు కూడా ఉండే అవకాశం ఉంది.కేబినెట్ బెర్త్‌లకు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నుంచి ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వివేక్, గడ్డం వినోద్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా నుంచి వాకిటి శ్రీహరి పేర్లు పరిశీలనలో ప్రముఖంగా ఉన్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బలమైన ఆశావహులుగా ఉన్నారు. హైదరబాద్ నుంచి పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే దానం నాగేందర్ పేరు కూడా పరిశీలనలో ఉంది. ఆశావహుల్లో సుదర్శన్ రెడ్డికి ఇప్పటికే బెర్త్ ఖరారు అయినట్లుగా చెబుతున్నారు.. ఇక బీసీల నుంచి మున్నూరు కాపు సామజిక వర్గానికి చెందిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేరు చాల బలంగా వినిపిస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోటాలో ఆది శ్రీనివాస్ పేరు పరిశీలిస్తున్నారు. మొదటి నుంచి ఆది శ్రీనివాస్ సీఎం రేవంత్ రెడ్డికి నమ్మిన బంటుగా మార్క్ ఉండటంతో ఆది శ్రీనివాస్‌కి అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇక రంగారెడ్డి జిల్లా నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కూడా మంత్రివర్గంలో స్థానం కోసం పట్టుబడుతున్నారు. అదిలాబాద్ నుంచి ప్రేమ్ సాగర్ రావుకు మంత్రి పదవి ఇస్తే అదే సామజిక వర్గం నుంచి ఇప్పటికే కేబినేట్ లో ఉన్న జూపల్లిని ఏం చేస్తారు అనేది కూడా తేలాల్సి ఉంది. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవుల్లో ఇప్పుడు 4 బెర్త్‌లు పూర్తి చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది%ా%దీనికి సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అని చూడాల్సి ఉంది.

# కేటీఆర్‌కు మరో అరుదైన గౌరవం

హైదరాబాద్, ఫిబ్రవరి 07: బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్?కు మరో అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలోని ఇల్లినాయ్?లోని ఇవాన్ స్టన్?లోని ప్రతిష్మాత్మక నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీలో ఏప్రిల్ 19వ తేదీన కెల్లాగ్ ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్-2025 జరగనుంది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించాలని కేటీఆర్?కు కేఐబీసీ వైస్ ప్రెసిడెంట్ చెనాక్షా గోరెంట్ల లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా కేటీఆర్ పదేళ్లలో రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దిన తీరు ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు.. టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ వంటి వినూత్న ఆలోచనలతో తెలంగాణలో సరికొత్త స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందిందన్నారు. ఇది దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచిందని చెనాక్షా గోరంట్ల గుర్తు చేశారు. ప్రపంచ ఇన్నోవేషన్ హబ్?గా హైదరాబాద్ ప్రత్యేక గుర్తింపు సాధించడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని వివరించారు. అలాగే తెలంగాణ వేదికగా భారత్?లో పెరిగిన ఈ స్టార్టప్ ఎకో సిస్టమ్

2లో




# ట్రంప్‌తో మోదీ మీటింగ్ ఫిక్స్.



న్యూఢిల్లీ: ప్రధాన నరేంద్ర మోదీ అమెరికా (%ఖూూా%) పర్యటన తేదీలు ఖరారు అయ్యారు. ఫిబ్రవరి 12-13 తేదీల్లో మోదీ అమెరికాలో పర్యటిస్తారని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ శుక్రవారంనాడు తెలిపారు. తన పర్యటనలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను మోదీ కలుసుకుంటారు. 'ఫిబ్రవరి 12,13 తేదీల్లో ప్రధాని మోదీ అమెరికాలో అధికారిక పర్యటిస్తారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకరాం చేపట్టిన తర్వాత మోదీ జరుపుతున్న తొలి పర్యటన ఇది. ట్రంప్ ప్రమాణస్వీకారం అనంతరం మొదటగా కలుసుకోనున్న కొద్ది మంది ప్రపంచ నేతల్లో మోదీ ఒకరు" అని మిడియా సమావేశంలో మిస్రీ తెలిపారు. అమెరికా అధ్యక్షుడిని వచ్చేవారంలో కలుసుకునేందుకు మోదీని ఆహ్వానించినట్టు వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు ఇటీల ప్రకటించిన క్రమంలో మోదీ పర్యటన తేదీలు ఖరారయ్యారు.

భారత ప్రధానమంత్రికి తాను ఆతిథ్యం ఇవ్వనున్నట్టు ట్రంప్ గత నెలలో ప్రకటించారు. ''చాలాకాలం తర్వాత ఈరోజు ఉదయం ఫోనులో మాట్లాడాను. బహుశా ఫిబ్రవరిలో ఆయనకు శ్వేతసౌధానికి వచ్చే అవకాశం ఉంది" అని ట్రంప్ తెలిపారు. గత జనవరి 27న ట్రంప్‌తో మోదీ ఫోనులో సంభాషించారు. అంతర్జాతీయ శాంతి, భద్రత, టెక్నాలజీ-ట్రేడ్-డిఫెన్స్ రంగాల్లో అడ్వాన్స్‌డ్ కోఆపరేషన్‌కు తీసుకోవాల్సిన చర్యలపై ఉభయులూ చర్చించారు. అమెరికాతో వాణిజ్య సంబంధాలు పెంచుకోవడంతో పాటు దేశంలోని స్కిల్డ్ వర్కర్లకు వీసాల మంజూరును సులభతరం చేయాలని ప్రధానంగా ఈ పర్యటనలో ట్రంప్ దృష్టికి మోదీ తీసుకువచ్చే అవకాశాలున్నాయి.

# మరో పది రోజుల్లో టీజీపీఎస్సీ గ్రూప్ 1 ఫలితాలు..




హైదరాబాద్, ఫిబ్రవరి 7: తెలంగాణ రాష్ట్రంలో 563 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి ఇటీవల మెయిన్స్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. తాజాగా గ్రూప్ 1 మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం కూడా ముగిసింది. మెయిన్స్‌లో అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితా వెల్లడించేందుకు టీజీపీఎస్సీ తుది పరిశీలన చేస్తుంది. ఇది ముగిసిన వెంటనే వారం, పది రోజుల్లో ఫలితాలు వెల్లడించే అవకాశాలు ఉన్నాయి. అనంతరం మెరిట్ జాబితాలోని అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాల పరిశీలన చేసి, తుది ఎంపిక జాబితా విడుదల చేస్తారు.కాగా టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 27వ తేదీ వరకు 7 పేపర్లకు రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించారు. ఈ పరీక్షలకు

2లో

# ప్రపంచంలోని పలు రంగాల ప్రముఖులతో ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం భారతదేశంతోపాటు.. ప్రపంచంలోని పలు రంగాల ప్రముఖులతో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రత్యేకంగా సంభాషించారు.సమ్మిట్ అడ్వైజరీ బోర్డు సమావేశంలో భాగంగా.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలు రంగాల అగ్రశ్రేణి నిపుణులు, అత్యున్నత ప్రముఖులతో శుక్రవారం రాత్రి ప్రధాని మోదీ భేటీ అయి.. పలు కీలక విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా వివరాలను అడిగితెలుసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంభాషించిన ప్రముఖులలో నటులు అమితాబ్ బచ్చన్, చిరంజీవి, దిల్జిత్ దోసాంజ్, రజనీకాంత్, షారుఖ్ ఖాన్, రణబీర్ కపూర్, అనిల్ కపూర్, అక్షయ్ కుమార్, అనుపమ్ ఖేర్, ఎఆర్ రెహమాన్ తోపాటు పలువురు సినిమా ఇండస్ట్రీ సెలబ్రిటీలు ఉన్నారు.. వారితోపాటు రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ, మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల, మహీంద్రా అండ్ మహీంద్రా చైర్మన్ ఆనంద్ మహీంద్రా లాంటి వ్యాపార దిగ్గజాలు సైతం ఉన్నారుఫిబ్రవరి 5 నుంచి ఫిబ్రవరి 9 వరకు భారతదేశం మొదటి వరల్డ్ ఆడియో-విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ ను నిర్వహిస్తోంది. భారతదేశం త్వరలో ప్రపంచ స్థాయి కంటెంట్ సృష్టి, సృజనాత్మక రంగ సహకార కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన 'మన్ కీ బాత్' రేడియో ప్రసంగంలో ప్రకటించారు.



# కేజ్రీవాల్ ఇంటికి ఏసీబీ





మొన్న ఎన్నికలు ముగిసాయ్%ా%! రేపు ఫలితాలు కూడా రాబోతున్నాయ్%ా%! ఈ చిన్న గ్యాప్‌లోనూ ఢిల్లీ దద్దరిల్లుతోంది. ఒకరిపై మరొకరు విమర్శలతో విరుచుకుపడుతున్నారు. తీవ్ర ఆరోపణలకూ దిగుతున్నారు. ఇక తాజాగా ఢిల్లీలో నడుస్తున్న హైడ్రామా%ా% ఫలితాలపై ఇంకాస్త ఆసక్తిని పెంచాయి. ఢిల్లీ ఎన్నికల ఫలితాలకు ముందు శుక్రవారం హైడ్రామా కొనసాగుతోంది. తమ ఎమ్మెల్యే అభ్యర్థులను బీజేపీ కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిందనే ఆప్ ఆరోపణలు కాకరేపాయి. 16 మంది ఆప్ అభ్యర్థులను కొనుగోలు చేసేందుకు.. బీజేపీ ఆఫర్ చేసిందని.. ఆప్ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తోపాటు పలువురు నేతలు ఆరోపించారు. దాంతో.. నిగ్గుదేల్చాలని బీజేపీ డిమాండ్ చేయడం మరింత హీట్ పెంచింది. భారతీయ జనతా పార్టీ (%దీజీూ%) పై మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ చేసిన

2లో

# అప్పుడే ఎండలు..

చెన్నై: రాష్ట్రంలో రానున్న 48 గంటల్లో పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 3 డిగ్రీలు పెరిగే అవకాశముందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ ఏడాది ఈశాన్య రుతుపవనాలు సీజన్ కన్నా భిన్నంగా జనవరి 26వ తేది వరకు మొత్తం 104 రోజులు కొనసాగాయి. ఈ ప్రభావంతో రాష్ట్రంలోని

2లో



# చేసిన పని చెప్పుకుందాం..

మూడు దశాబ్దాల వర్గీకరణ పోరాటానికి ముగింపు పలుకుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు అసెంబ్లీలో ప్రకటన కూడా చేసింది. తెలంగాణ

2లో



# కేటీఆర్?కు మరో అరుదైన గౌరవం

గురించే కాకుండా.. సాంకేతిక రంగంలో వస్తున్న ఈ విప్లవాత్మక మార్పుల గురించి మరింత తెలుసుకోవాలని అమెరికాలోని బిజినెస్ స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారని ఈ లేఖలో చెనాక్షా గోరంట్ల తెలిపారు.ప్రపంచ దిగ్గజ కంపెనీలు తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెట్టేలా వారిని కేటీఆర్ మెప్పించి ఒప్పించిన తీరు అందరికీ ఆదర్శమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ డిజిటల్ యుగంలో యువతకు హైదరాబాద్?ను ఉపాధి అవకాశాల గనిగా తీర్చిదిద్దడం అద్భుతమని అభివర్ణించారు. అలాగే ఔత్సాహికులైన యువతీ యువకులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కేటీఆర్ వేసిన ప్రణాళికలు సైతం తెలంగాణలో గొప్ప ఫలితాలు సాధించాయని చెప్పారు.పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించడం ద్వారా కేటీఆర్ గత పదేళ్లలో రాష్ట్రార్థిక ప్రగతికి కూడా బంగారు బాటలు వేశారని అభినందించారు. స్వల్ప కాలంలోనే కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి సాధించడానికి కేటిఆర్ తీసుకున్న అనేక నిర్ణయాలు ఎంతో కీలక పాత్ర పోషించాయని ఈ సందర్భంగా చెనాక్షా గోరంట్ల ప్రశంసించారు

# కేజ్రీవాల్ ఇంటికి ఏసీబీ

ఆరోపణలపై లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఏసీబీ దర్యాప్తునకు ఆదేశించారు..అరవింద్ కేజ్రీవాల్ తోపాటు పలువురు నేతలు.. గురువారం మాట్లాడుతూ.. తమ %మీూా% అభ్యర్థులను బీజేపీ కొనేందుకు యత్నించినట్టు ఆరోపణలు గుప్పించారు. ఆపరేషన్ లోటస్ ప్రారంభించారంటూ విమర్శించారు. ఇప్పటిదాకా 16 మందికిపైగా ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థులకు బీజేపీ నుంచి ఫోన్ కాల్స్ వెళ్లినట్లు లెక్కతో సహా చెబుతున్నారు ఎంపీ సంజయ్ సింగ్. ఒక్కొక్కరికి 15 కోట్లు ఆఫర్ చేస్తున్నట్లు బీజేపీపై మండిపడ్డారు. బీజేపీ ఫిర్యాదుతో ఆప్ బేరసారాల ఆరోపణలపై %ూజదీ% దర్యాప్తునకు ఆదేశించారు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ %ఎఖ% సక్సేనా.. ఆ వెంటనే.. ఏసీబీ అధికారుల బృందం కేజ్రీవాల్ ఇంటికి వెళ్లింది. అంతకు ముందే ఆప్ అభ్యర్థులు అంతా అక్కడకు చేరుకోగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. దర్యాప్తునకు హాజరుకావాలని ఏసీబీ బృందం నోటీసులు సైతం ఇచ్చింది.ఇక.. కేజ్రీవాల్ ఇంట్లో ఏసీబీ దర్యాప్తుపై ఆప్ న్యాయవాదులు ఆందోళనకు దిగారు. ఏసీబీ అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు కేజ్రీవాల్ తరపు న్యాయవాది రిషికేష్‌కుమార్. ఏ రూల్ ప్రకారం కేజ్రీవాల్ ఇంటికి ఏసీబీ అధికారులు వచ్చారని ప్రశ్నించారు. కేజ్రీవాల్ ఇంట్లోకి ఏసీబీ రావడం చట్టవిరుద్ధం అన్నారు. దర్యాప్తు సంస్థలను కొందరు కామెడీగా మార్చేస్తున్నారని ఆరోపించారు కేజ్రీవాల్ తరపు న్యాయవాది రిషికేష్‌కుమార్.ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ డ్రామా చేస్తున్నారని ఆరోపించారు ఆమ్‌ఆద్మీ ఎంపీ సంజయ్‌సింగ్. ఇప్పటివరకు 16 మందికి పైగా ఆప్ అభ్యర్థులకు బీజేపీ నుంచి ఫోన్లు వచ్చాయన్నారు. బీజేపీ కొనుగోలు వ్యవహారంపై %ూజదీ% చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు సంజయ్‌సింగ్.కాగా.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడనున్నాయి.. ఫలితాలకు కొన్ని గంటల ముందు.. రాజకీయం మరింత హీటెక్కింది..

# మలబార్ గోల్డ్ అండ్ డ్కెమండ్స్ లో ఆభరణాల ప్రదర్శన

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** వాణిజ్యరంగంలో ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సంస్థ %ా%.బంగారు కొనుగోలుదారుల కోసం ఎప్పటికప్పుడు నూతన ఒరవడికి శ్రీకారం చుడుతోంది. వినియోగదారుల అభిరుచులకనుగుణంగా బంగారు ఆభరణాలను కళానైపుణ్యతతో%ా% నాణ్యతగా తయారు చేస్తోంది.శుక్రవారం చందానగర్ షోరూంలో ఆభరణాల ప్రదర్శన' నిర్వహించింది.అనంతరం చందానగర్ శాఖ నిర్వాహకులు మాట్లాడుతూ వినియోగదారులు ఆభరణాల ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి బ్రాండ్ల సమాహారం, వివాహ, పార్టీ సంబరాల కోసం ఆభరణాలను తెలిపారు. ఈ ప్రదర్శన ఫిబ్రవరి 07 నుండి 11 వరకు ప్రదర్శిస్తారని తెలిపారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థలో ఎన్నో అద్వితీయమైన%ా% ఆకర్షణీయమైన.. బంగారు వజ్రాభరణాలు సరసమైన ధరలకు లభిస్తాయన్నారు.తమ సంస్థ వార్షిక ఆదాయంలో నుంచి సామాజిక బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.





# మరో పది రోజుల్లో టీజీపీఎస్సీ గ్రూప్ 1 ఫలితాలు..

మొత్తం 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. నిజానికి ప్రిలిమ్స్‌లో 31,383 మంది క్వాలిఫై అవగా.. వారిలో కేవలం 67.17శాతం మాత్రమే పరీక్ష రాశారు. దీని ప్రకారం ఒక్కో పోస్టుకు దాదాపు 38 మంది పోటీపడుతున్నారు. గ్రూప్ 1 పోస్టుల నియామకాలు పూర్తయ్యాకే గ్రూప్ 2, ఆ తర్వాత గ్రూప్ 3 పరీక్షల ఫలితాలు వెల్లడించాలని కమిషన్ భావిస్తోంది. తద్వారా ఆయా పోస్టుల్లో బ్యాక్‌లాగ్‌లు లేకుండా అర్హులైన వారికి ఉద్యోగ ఇచ్చేలా చర్యలు తీసుకుంటోంది. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మార్కుల వివరాలను టీజీపీఎస్సీ వెబ్‌సైట్లో పొందుపరచనున్నట్లు కమిషన్ పేర్కొంది. మొత్తం 7 పేపర్లలో తొలి పేపర్ క్వాలిఫైయింగ్ పేపర్ కావడంతో మిగిలిన ఆరు పేపర్లలో సాధించిన మార్కులను కలిపి మెరిట్ జాబితా ప్రకటించనుంది. సబ్జెక్టుల వారీగా మార్కులను అభ్యర్థుల వ్యక్తిగత లాగిన్‌లో అందుబాటులోకి తీసుకురానుంది. ఈ మార్కుల లెక్కింపుపై సందేహాలుంటే రీకౌంటింగ్ ఆప్షన్ కూడా ఇస్తారు. 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితా వెల్లడించిన 15 రోజుల్లోగా అభ్యర్థులు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి రీకౌంటింగ్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. కాగా తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 563 గ్రూప్ 1 సర్వీసు పోస్టులకు టీజీపీఎస్సీ 2024 ఫిబ్రవరి 19న ప్రకటన జారీ చేసిన సంగతి తెలిసిందే.

# అప్పుడే ఎండలు.. సాధారణం కన్నా 3 డిగ్రీలు పెరగనున్న ఉష్ణోగ్రతలు

పలు ప్రాంతాల్లో భారీవర్షాలు కురిశాయి. అదే సమయంలో, ఈ ఏడాది సీజన్‌కు భిన్నంగా ఫిబ్రవరి మొదటి వారం నుంచే పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఉదయం 11 గంటల తర్వాత ఎండ తీవ్రత అధికంగా ఉంటోంది.ఈ విషయమై ప్రాంతీయ వాతావరణ పరిశోధన కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో... తమిళనాడు, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లో శుక్రవారం నుంచి ఈనెల 11వ తేది వరకు పొడి వాతావరణం నెలకొంటుంది. శుక్ర, శనివారాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 3 డిగ్రీల సెల్సియస్ వరకు పెరగనున్నాయి. ఉదయం వేళల్లో స్వల్పంగా మంచు కురుస్తోందని, రాజధాని నగరం చెన్నైలో ఆకాశం మేఘావృతంగా ఉంటుందని వాతావరణ కేంద్రం తెలిపింది.

# చేసిన పని చెప్పుకుందాం..

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమగ్ర కుల సర్వే నిర్వహించి, షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ)లో ఉప వర్గీకరణను అమలు చేసేందుకు చారిత్రాత్మక చొరవ తీసుకున్నందుకు కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ అభినందించింది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపిన విషయం ప్రజలకు చేరవేసేలా కాంగ్రెస్ అధినాయకత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.ఎస్సీ వర్గీకరణపై మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ నివేదిక రూపొందించింది. ఏక సభ్య కమిషన్ ఇచ్చిన రిపోర్ట్‌కు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. మూడు గ్రూపులుగా ఎస్సీ వర్గీకరణ చేస్తూ.. కేబినెట్ సబ్ కమిటీ, ఏకసభ్య కమిషన్ ఇచ్చిన ప్రతిపాదనలకు సభ్యులంతా మద్దతు తెలిపారు. గ్రూప్-1లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగాల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను చేర్చారు. వారికి ఒక శాతం రిజర్వేషన్ ప్రతిపాదించారు. గ్రూప్-2లో మాదిగలతో పాటు 18 ఉపకులాలను చేర్చారు. వీరికి 9శాతం రిజర్వేషన్ ప్రతిపాదించారు. గ్రూప్-3లో మాలలతో పాటు 26 ఉప కులాలు చేర్చారు. వీరికి 5శాతం ప్రతిపాదించారు. మొత్తం 15శాతం రిజర్వేషన్ మూడు గ్రూపులుగా విభజించింది. ఎస్సీ కులాల గ్రూప్‌లకు రోస్టర్ పాయింట్లు, క్రీమీలేయర్ విధానాన్ని కూడా అమలు చేయాలని కమిషన్ సిఫారసు చేసింది. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్‌కు తెలంగాణ శాసనసభ, శాసన మండలి ఆమోదం తెలిపాయి.ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో సీఎం ప్రకటన చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని.. దేశంలోనే వర్గీకరణ అమలుచేసే మొదటి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పలు జిల్లాల్లో పర్యటించి సమగ్ర నివేదిక రూపొందించిన ఏకసభ్య కమిషన్ వర్గీకరణ చేయాలని సిఫారసు చేసిందని అన్నారు. అమలుపై ప్రతిపాదనలు చేస్తున్నానని వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని రేవంత్ రెడ్డి అన్నారు.ఈ నేపథ్యంలోనే ఇటీవల హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. ఈ భేటీకి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వేపై మీటింగ్‌లో ఆరు గంటలపాటు సుదీర్ఘ చర్చ జరిగింది.కులగణన ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. కులగణన చట్టబద్దం అయినా కాకపోయినా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు బీసీలకు కేటాయించే బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలన్నారు. పార్టీలో చేరిన వారితో కలిసి పని చేయాలన్నారు. రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల విషయంలో ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృతి చేయాలన్నారు. ఈ పథకాలకు లబ్దిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అన్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు సీఎం రేవంత్. అలాగే, స్థానిక సంస్థల ఎన్నికల్లో వీలైనన్ని గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలని ప్రజాప్రతినిధులకు మార్గనిర్దేశం చేశారు ముఖ్యమంత్రి. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.ఈ నేపథ్యంలోనే ప్రజలకు చేస్తున్న మంచి పనులను క్షేత్రస్థాయిలో తీసుకువెళ్ళేలా కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఫిబ్రవరి నెలలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించేలా ప్లాన్ చేస్తోంది. రాష్ట్రంలో నిర్వహించే సభలకు అధినాయకత్వాన్ని కూడా ఆహ్వానిస్తున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై మెదక్ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని.. ఈ బహిరంగ సభకు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తామన్నారు. అలాగే, సూర్యాపేటలో బీసీ బహిరంగ సభకు రాహుల్ గాంధీని తీసుకువస్తామని టీపీసీసీ చీఫ్ తెలిపారు. న్యూఢిల్లీలోని పార్టీ నాయకత్వాన్ని సంప్రదించిన తర్వాత వేదికలు, తేదీలను నిర్ణయిస్తామన్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో జరిగిన మార్పును అణగారిన వర్గాలకు వివరించడానికి ఇది ఒక అవకాశమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. ఇదిలావుంటే, తెలంగాణ 1997 నుండి %ూజ% వర్గీకరణ కోసం డిమాండ్ ఉంది. 1997లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (%వీౄూ%) వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ , షెడ్యూల్డ్ కులాలలోని మాదిగ, దాని ఉప కులాలకు మరిన్ని ప్రయోజనాలను కోరుతూ ఉద్యమానికి నాయకత్వం వహించారు. అప్పటి నుండి తెలుగు రాష్ట్రాల్లో %ూజ% వర్గీకరణ డిమాండ్ పెరుగుతూ వచ్చింది.

# తాళ్ల పెళ్లి ఉదయ్ మృతదేహానికి నివాళులర్పించిన పల్ల సుందర్ రాంరెడ్డి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలంలోని సింగరాజు పల్లి గ్రామంలో గురువారం యాక్సిడెంట్ లో తాళ్ల పెళ్లి ఉదయ్ మృతి చెందాడు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి మృతి చెందిన తాళ్లపల్లి ఉదయ్ మృతదేహానికి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన సుందర్ రాంరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తాళ్లపల్లి ఉదయ్ చనిపోవడం చాలా బాధాకర విషయమని ఆ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. వారితో పాటు గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకపోతుల నరసింహులు,పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, మాజీ ఏఎంసి డైరెక్టర్ కుతాటి నరసింహులు, మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్ నాయక్ ,మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయకుమార్, నోముల వీరన్న ,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి మెడ రాజు,కొమ్ము రాములు,దాసగాని బిక్షపతి,వడ్లకొండ పద్మ గౌడ్ ,రాపాక రోషాలు, రాపాక యాదగిరి,మేడ స్వామి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 19 మంది హైకోర్టు జడ్జిల ఫోన్ల ట్యాపింగ్

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులు తీవ్రమైన నేరాలకు పాల్పడ్డారని రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) పల్లె నాగేశ్వర్‌రావు హైకోర్టుకు తెలిపారు. తెలంగాణ హైకోర్టుకు చెందిన 19 మంది జడ్జిలు, ఒక సుప్రీంకోర్టు జడ్జి ఫోన్లను ట్యాప్ చేశారని చెప్పారు. ఈ కేసులో ఏ-6గా ఉన్న ప్రైవేట్ న్యూస్ చానల్ ఎండీ శ్రవణ్‌కుమార్‌రావుకు ఎట్టిపరిస్థితుల్లోనూ బెయిల్ ఇవ్వొద్దని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుతో తనకెలాంటి సంబంధం లేదని, తానొక జర్నలిస్టునని, పోలీసులు పెట్టిన సెక్షన్లు తనకు వర్తించవని పేర్కొంటూ శ్రవణ్‌కుమార్‌రావు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ కె.సుజన ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పల్లె నాగేశ్వర్‌రావు వాదనలు వినిపిస్తూ.. శ్రవణ్‌రావును తప్పించుకు తిరుగుతున్న నేరగాడిగా ప్రకటించాల్సిందిగా దిగువ కోర్టులో ఇప్పటికే పిటిషన్ దాఖలు చేశామని తెలిపారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులో కీలక విషయాలు వెల్లడయ్యాయని, తెలంగాణ హైకోర్టుకు చెందిన 19 మంది జడ్జిలు, ఒక సుప్రీంకోర్టు జడ్జి ఫోన్లను నిందితులు ట్యాప్ చేశారని వెల్లడించారు. ఇది అత్యంత తీవ్రమైన నేరమని, ఇదే విషయాన్ని హైకోర్టుకు సీల్డ్ కవర్‌లో సమర్పించామని చెప్పారు.

# రైతులకు సాగునీరు అందించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్): పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి నవాబుపేట రిజర్వాయర్‌ను సందర్శించి, రిజర్వాయర్ నుండి పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల, పాలకుర్తి, మండలాలకు సంబంధించిన గ్రామాలకు సాగు నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, సింగరాజుపల్లి, పెద్దమదూరు, చిన్నమదూరు, మరియు 4%లా% కెనాల్స్‌ను పరిశీలించరూ. ఈ సందర్భంగా.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. కెనాల్స్‌లో నిర్వహణ పనులు త్వరగా పూర్తి చేయడం ద్వారా రైతులకు సాగు నీరు సకాలంలో అందుతుందని, ఇది పంటల ఉత్పాదకతను పెంపొందించడంలో సహాయపడుతుందని తెలిపారు. అదనంగా, కెనాల్స్ నిర్వహణతో నీటి నష్టం తగ్గి, నీటి వనరుల సమర్థవంతమైన వినియోగం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ చర్యలు ఆ దిశలో ముందడుగు అని వారు అన్నారు. అధికారులను సమర్థవంతంగా పనిచేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వారు ఆదేశించారు. రైతులు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని, వాటిని పరిష్కరించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు, రైతులు, తదితరులు, ఉన్నారు

# శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులతో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ సమీక్ష



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్) శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని డివిజన్ లలో నెలకొన్న సమస్యలు, పెండింగ్ పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై శుక్రవారం జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో పీఏసీ ఛైర్మన్,ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రథమ ప్రాధాన్యతగా పనులు చేపట్టాలని, కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, శంకుస్థాపన చేసిన పనులలో జాప్యం నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.టెండర్లు పూర్తయిన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. పనులలో జాప్యాన్ని సహించే ప్రసక్తే లేదని, పనులు తీసుకొని జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని పీఏసీ చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిహెచ్ఎంసి అధికారులు ఎస్ ఈ శంకర్ నాయక్, ఈఈ దుర్గాప్రసాద్, డీఈలు ఆనంద్, విశాలాక్షి, ఏయూ జగదీష్, రషీద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు మూడు లక్షల రూ"ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



దేవర్పుల (నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలం ధర్మగడ్డ తండా గ్రామంలో కూనుసోతు కిషన్ తండ్రి జగియ వయస్సు 49 సంవత్సరాలుగారి ఆరోగ్య పరిస్థితి బాగాలేక పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్లో అడ్మిట్ కాగా తన రెండు కాలు నడవలేని స్థితిలో ఉండగా తన రెండు కాళ్ళ మోకాళ్ళకి సర్జరీ చేయడానికి వైద్య ఖర్చులకు మూడు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారు ఆరోగ్య పరిస్థితి బాగా లేక పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, దేవరుప్పుల మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, గారికి కలవగా తక్షణమే స్పందించి శుక్రవారం సీఎంఆర్ఎఫ్ నుండి మూడు లక్షల రూపాయల ఎల్ ఓ సి వారి కుటుంబానికి అందజేయడం జరిగింది వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య యాదన్న సీనియర్ నాయకులు బానోతు తుక్య పంగా ఐలయ్య మరియు యూత్ అధ్యక్షులు మూఢ సోమన్న తదితరులు పాల్గొనడం జరిగింది.

# గోవిందపురం విన్సెంట్ పల్లోటి స్కూల్ లో పదవ వార్షికోత్సవం

## చీఫ్ గెస్ట్ కరణం దామన్ కుమార్



నమస్తే హైదరాబాద్ : అడ్డగూడూరు మండలంలో గల గోవిందాపురం నందుగల సెంట్ విన్సెంట్ పల్లోటి మిషనరీ స్కూల్లో శుక్రవారం నాడు పదవ వార్షికోత్సవ సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా రేవా కరణం దామన్ కుమార్ చీప్ గెస్ట్ గా పాల్గొనడం జరిగింది సాధారణ విద్యార్థులతో అసాధారణమైన ఫలితాలను సాధిస్తూ మండలంలో ఎన్నో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నటువంటి విన్సెంట్ పల్లోటి స్కూలు పేద విద్యార్థులకు అండగా ఉంటుందని ఆయన అన్నారు . అదేవిధంగా అడ్డగూడూరు మండలం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న మండలం గా ఉన్నది కావున చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజల విద్యావ్యవస్థలో మార్పును కోరుకునేవారు నూతన వరవడికి శ్రీకారం చుడుతున్నటువంటి సెయింట్ పల్లోటి స్కూల్లో విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించి తమ పిల్లలను విద్యార్థులుగా రాబోయే తరాల్లో ఉద్యోగులుగా చూడాలనుకుంటున్నారు అదేవిధంగా మేము కొనసాగిస్తున్నామని పేద విద్యార్థులకు సాధ్యమైనంత వరకు ఉచిత విద్యను కూడా అందిస్తున్నామని ఆయన తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో విద్యార్థుల ఆటపాటలను వారు మాట్లాడుతున్న సరళమైన ఇంగ్లీష్ ని చూసినట్లయితే ప్రిన్సిపల్ వారితోపాటు ఉపాధ్యాయ బృందం దినదిన అభివృద్ధికి ఎంత కృషి చేస్తున్నారో చూస్తే అర్థమవుతుందని ఈ వార్షికోత్సవ సాంస్కృతి కార్యక్రమాలు చూస్తే తెలుస్తుందని అని అన్నారు తల్లిదండ్రులు తమ కష్టానికి తగ్గ ఫలితాలను మా విద్యార్థులలో వారి ప్రతిభాపాటలలో చూపిస్తున్నామని అన్నారు సాధారణమైన విద్యార్థులతో అసాధారణమైన ఫలితాల సాధిస్తున్న సెయింట్ విన్ సెంట్ పాల్లోటి పాఠశాల యందు చేర్పించి రాబోయే తరానికి ఆదర్శవంతులుగా చూడవచ్చని ఈ సభ ముఖంగా తెలియజేస్తున్నామని అన్నారు ప్రిన్సిపల్ అరుణ్ సాల్విన్ మాట్లాడుతూ నూతనంగా అభివృద్ధి చెందుతున్న మండలంలో ఎన్నో వరదలకు పాఠశాలను ఉన్నతమైన ఫలితాలతో ముందుకు తీసుకెళ్తున్నామని తల్లిదండ్రులకు ఈ సభ ముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు ఉపాధ్యాయుల చొరవ తల్లిదండ్రుల సహాయ సహకారాలు ఉన్నంతకాలం ఈ పాఠశాల ఎన్నో అద్భుతాలకు నిలయంగా అద్భుత ఫలితాలకు నిలయంగా ఉంటుందని చెప్పారు ఏ పాఠశాలలో లేనటువంటి విద్యా విధానాలు అత్యుత్తమైన విద్య ప్రాటవాలను చెబుతూ విద్యార్థులను ఎన్నో అత్యున్నతమైన స్థాయిలకు తీసుకుపోవడంలో మా ఉపాధ్యాయులు కృషి ఎంతో ఉందని తెలియజేశారు ఇట్టి కార్యక్రమానికి పల్లోటి సెక్రటరీ షిమీల అదేవిధంగా కానక మాత స్కూల్ ఫౌండర్ పసల లార్డ్, మండల విద్యాశాఖ అధికారి నర్ర సబిత మరియు పసల అలెగ్జాండర్ జూలియన్ పోలిశెట్టి తిప్పబాతిని బాలిశెట్టి అడ్డగూడూరు ఎస్సై డి నాగరాజు ఎక్స్ కోఆప్షన్ మెంబర్ మాదాని ఆంథోని మరియు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా అవసరం

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద
## - టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా పత్రాలు అందజేత



వరంగల్ (నమస్తే హైదరాబాద్): టీ.ఎస్.జే.యు రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం గౌడ్ ఆధ్వర్యంలో వరంగల్ టీఎస్ జేయు యూనియన్ సభ్యులందరికీ ఐదు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అందజేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో దీనికి సంబంధించిన బీమా పత్రాలను జిల్లా కలెక్టర్ సత్య శారదా చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. టీఎస్ జెయు ఆధ్వర్యంలో జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం నిజంగా అభినందించదగ్గ విషయం అని అన్నారు. కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం గౌడ్ నారగోని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల నరేష్, జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్, బత్తుల సత్యం, వల్లెపు భాగ్యరాజ్ సభ్యులు కౌడగాని మోహన్ రావు, నీరుటి శ్రీహరి, అడుప అశోక్, మంతెన సురేష్, అవినాష్, బొక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీకి నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు!

టీపీసీసీకి నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించే విషయంపై కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి ఉత్తమ్.. శుక్రవారం కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ల తో పాటు ఉపాధ్యక్షులుగా నియమించే వారి పేర్లపై చర్చించారు. మధ్యాహ్నం తొలుత ఖర్గే, వేణుగోపాల్‌తో పార్లమెంట్‌లోని ఖర్గే కార్యాలయంలో దాదాపు గంటసేపు చర్చలు జరిపిన రాష్ట్ర నేతలు.. ఆ తర్వాత వేణుగోపాల్‌ను ఒకరి తర్వాత మరొకరు కలుసుకున్నారు. పీసీసీ కార్యవర్గంపై వారి అభిప్రాయాలను ఆయన వేర్వేరుగా తెలుసుకున్నట్లు సమాచారం. అధిష్ఠానంతో తమ చర్చలు పూర్తయ్యాయని వర్కింగ్ ప్రెసిడెంట్లు, ఉపాధ్యక్షుల వరకు చర్చించామని, ప్రధాన కార్యదర్శులు, ఇతర ఆఫీసు బేరర్లు రాష్ట్ర స్థాయిలో నిర్ణయిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా చెప్పారు. వారంలోపు కార్యవర్గాన్ని ప్రకటిస్తామని తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు బీసీ వర్గానికి చెందిన వ్యక్తి అయినందున.. ఓసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళ వర్గాలకు చెందిన నేతలను పీసీసీ వర్కింగ్ అధ్యక్షులుగా నియమించే అవకాశాలున్నాయి. కాగా, తెలంగాణలో నిర్వహించిన కుల గణనపై ఖర్గే సంతోషం వ్యక్తం చేసినట్లు సమాచారం.

# పంట చేలల్లో సౌర విద్యుత్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి కిసాన్ సురక్షా ఊర్జ ఏవం ఉత్థాన్ మహాభియాన్ (పీఎం కుసుమ్) పథకం ద్వారా రైతుల పంట పొలాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (టిజిరెడ్‌కో) దీని అమలుకు నోడల్ ఏజెన్సీగా ఉన్నది. ఈ సంస్థ రైతుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. రైతులకు అదనపు ఆదాయవనరులను సమకూర్చడం ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన ఈ పథకం కింద రాష్ట్రంలో 4,000 మెగావాట్ల సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని నిర్ణయించారు. ఇందులో 3,000 మెగా వాట్ల విద్యుత్‌ను రైతులు, సమష్టి, వ్యవసాయ క్షేత్రాల నిర్వహణ సంస్థలు, రైతుల సమూహం ద్వారా, 1000 మెగావాట్లను మహిళా సంఘాల ద్వారా ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 400 మెగావాట్లు, కరీంనగర్ జిల్లాలో 100 మెగావాట్లు ఉత్పత్తి చేయాలని నిర్ణయించారు. జిల్లాలో రెండేసి మహిళా సంఘాలను ఎంపిక చేసి వాటి ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో మహిళా సంఘాలకు యూనిట్లను కేటాయిస్తున్నారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం దత్తోజిపేట, వీణవంక మండలం ఘన్ముకులలో మహిళా సంఘాల ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పాలని నిర్ణయించారు.

# ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**నమస్తే హైదరాబాద్ :**
సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు వద్ద తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రింగ్ రోడ్డు వద్ద జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించారు. ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు సమీపంలోని రాజీవ్ రాహదారిపై కారు ముందు వెళుతున్న లారీని ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే మరణించా రు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడినట్లు గజ్వేల్ సిఐ సైదా తెలిపారు.ఇద్దరు తీవ్రంగా గాయ పడటంతో...వారిని సమీపంలోని గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు. కాగా మృతులు గోదావరిఖనికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు.లింగం (48) ప్రణయ్ (24) గా గుర్తించారు. గోదావరిఖని నుండి హైదరాబాద్ కు వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది, అతి వేగమే ప్రమాదానికి గల కారణమని పోలీసులు తెలిపారు.వేగంగా వచ్చిన కారు లారీని ఢీకొట్టడం వల్ల ముందు సీట్లో ఉన్న ఇద్దరు స్పాట్ లోనే మరణించారని పోలీసులు తెలిపారు. సమాచారం తెలిసిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహా యక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# ఒకే స్టేషన్‌లో గురువు కానిస్టేబుల్.. శిష్యురాలు ఎస్సై..!



రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని ఒకే పోలీస్ స్టేషన్‌లో పోలీసు అధికారులుగా పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడు, విద్యార్థి స్ఫూర్తిదాయకమైన కథ ఇది. ఈ ఫొటోలో ఎస్సైగా యూనిఫాంలో ఉన్న యువతి పేరు జబీనాబేగం. పక్కన నిలబడింది అదే స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న లాల్యానాయక్. అయితే వీళ్లిద్దరూ గురుశిష్యులు కావడం విశేషం. అవును.. కానిస్టేబుల్ లాల్యానాయక్ వద్ద పాఠాలు నేర్చుకున్న విద్యార్థిని జబీనాబేగం ఎస్సై కొలువు సాధించి.. గురువు విధులు నిర్వహిస్తున్న పోలీస్ స్టేషన్‌లో ఆయనకే పైఅధికారిగా రావడం విశేషం. ఇద్దరూ పేదరికాన్ని దాటి తమ కలల కొలువును దక్కించుకున్నవారే.వికారాబాద్ జిల్లా పరిగి మండలం చౌదరిగూడ గ్రామానికి చెందిన ప్రభావత్ లాల్యానాయక్‌ది నిరుపేద కుటుంబం. ఆయన తండ్రి నాలుగో తరగతిలో పరిగిలోని ప్రభుత్వ వసతి గృహంలో చేర్పించడంతో అక్కడే ఆయన ఇంటర్ వరకు చదివారు. తర్వాత పాల్వంచలో డిగ్రీ, ఎంఏ, బీఎడ్ పూర్తిచేసి.. అనంతరం పరిగిలోని ఓ ప్రైవేటు జూనియర్ కాలేజీలో లెక్చరర్‌గా చేరారు. కొవిడ్ సమయంలో కళాశాల మూతపడింది. దీంతో ఆయన ఉపాధి కోల్పోయారు. పట్టుదలతో పోటీ పరీక్షలకు సిద్ధమై 2020లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. ప్రస్తుతం లాల్యానాయక్ రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పరిగిలోని ప్రైవేటు జూనియర్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్న సమయంలో జబీనాబేగం అనే విద్యార్థిని ఇంటర్ చదువుతుంది. చదువులో చురుగ్గా ఉండే జబీనాబేగంను ఆయన ఎంతో ప్రోత్సహించారు. అయితే ఇంటర్ సెకండియర్ చదువుతున్న సమయంలో ఆమె తల్లిదండ్రులు బలవంతంగా వివాహం జరిపించేందుకు ప్రయత్నించగా..లాల్యానాయక్ ఆ పెళ్లి రద్దు చేయించి, ఆమె తల్లిదండ్రులతో మాట్లాడి, ఇంటర్, ఆ తర్వాత డిగ్రీ చదివేవరకు అండగా నిలిచారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకూ చేదోడుగా నిలిచి ప్రోత్సహించారు. ఈ క్రమంలో ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన పోలీస్ నియామకాల్లో జబీనాబేగం 2024లో ఎస్సైగా ఎంపికైంది. అనంతరం ఏడాది శిక్షణ ఇటీవల పూర్తికాగా.. ఎస్సైగా (ప్రొబేషన్) మొయినాబాద్ పోలీసుస్టేషన్‌లో పోస్టింగ్ ఇచ్చారు. అక్కడ తన శిష్యురాలు జబీనాబేగం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించేందుకు రావడంతో లాల్యానాయక్..ప్రధాన ద్వారం వద్ద సెల్యూట్ చేసి స్వాగతం పలికారు. వీరి ఆనంద క్షణాలు చూపరులను కండతడి పెట్టించాయి.

# తెలంగాణ టెట్‌లో 83,711 మంది ఉత్తీర్ణత.

హైదరాబాద్, ఫిబ్రవరి 7: తెలంగాణ రాష్ట్రంలో టెట్-2024 రెండో విడత పరీక్షలు గత నెలలో ఆన్‌లైన్ విధానంలో నిర్వహించగా తాజాగా వాటి ఫలితాలు విడుదలయ్యాయి. రెండు పేపర్లు కలిపి 83,711 మంది ఉత్తీర్ణత సాధించారు. అంటే 31.21 శాతం మంది మాత్రమే టెట్‌లో ఉత్తీర్ణత పొందారన్నమాట. నిజానికి టెట్ డిసెంబర్ 2024 సెషన్ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,75,753 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2,05,278 మంది పరీక్ష రాశారు. రెండు పేపర్లలో సగటున 40.78 శాతం మంది కనీస మార్కులు సాధించారు. వీరంతా త్వరలో విడుదల చేయనున్న డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులకు పోటీ పడేందుకు అర్హత సాధించారు.ప్రాథమిక పాఠశాలల్లో బోధించే సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ) ఉద్యోగాలకు అర్హత పొందేందుకు పేపర్-1, ఉన్నత పాఠశాలల్లో (6-10 తరగతులు) బోధనకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పేపర్-2లో గణితం, సైన్స్‌బీ సాంఘికశాస్త్రం రెండు వేర్వేరు పేపర్లు ఉంటాయి. టెట్‌లో వచ్చిన మార్కులకు డీఎస్సీలో 20 శాతం వెయిటేజీ ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఒకసారి పాసైతే ఆ స్కోర్‌కు జీవితకాలం గుర్తింపు ఉంటుంది. అందుకే టెట్ నోటికేషన్ వచ్చిన ప్రతీసారి మార్కులు పెంచుకునేందుకు అభ్యర్థులు అధిక శాతం మళ్లీ మళ్లీ పరీక్ష రాస్తుంటారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తొలుత టెట్ ఫలితాల విడుదలకు ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వలేదు. అయితే టెట్ ఫలితాలతో నేరుగా ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో ఆ తర్వాత ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. దీంతో విద్యాశాఖ టెట్ ఫలితాలను విడుదల చేసినట్లు తెలుస్తోంది. లంగాణ అగ్రివర్సిటీలో పీహెచ్‌డీ కౌన్సెలింగ్ షురూ.. ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలో 2024-25 విద్యా సంవత్సరానికి పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలకు కౌన్సెలింగ్ ఫిబ్రవరి 5న మొదలైన సంగతి తెలిసిందే. రిజిస్ట్రార్ విద్యాసాగర్ రాజేంద్రనగర్‌లోని వాటర్ టెక్నాలజీ సెంటర్‌లో దీనిని ప్రారంభించారు. నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు కౌన్సెలింగ్‌లో సీట్లు కేటాయిస్తామని ఆయన తెలిపారు.

# 42 ఏళ్ల తర్వాత మహత్తర ఘట్టం..

సుమారు 42 సంవత్సరాల తర్వాత జరుగుతున్న మహా కుంభాభిషేకానికి కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి క్షేత్రం ముస్తాబైంది. ఆ మహోత్తర ఘట్టానికి ఆధ్యాత్మిక శోభ ఉ ట్టి పడేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఫిబ్రవరి 7 నుంచి మూడు పాటు ఈ మహత్తర ఘట్టం జరుగనుంది.. ఎంతో ప్రత్యేకత కలిగిన ఈ మహోత్తర ఘట్టాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా పొరుగు రాష్ట్రాలకె చెందిన వేలాది మందిగా భక్తులు తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వెలసిన 1982లో కాళేశ్వరం ముక్తేశ్వర స్వామికి మహా కుంభాభిషేకం జరిగింది. మళ్లీ 42 ఏళ్ల తర్వాత అలాంటి అద్భుత ఘట్టం జరగబోతుంది. నేటి నుండి మూడు రోజులపాటు అంటే ఫిబ్రవరి 7, 8 , 9 తేదీలలో ఈ శత చండి మహారుద్ర సహస్రఘట్టాభిషేక, కుంబాభిషేక మహోత్సవాలు నిర్వహిస్తున్నారు.. ఈ విశేష కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.. మూడు రోజుల వేడుకల్లో భాగంగా 1,180 కలశాలతో అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. పుష్కరఘాట్ వద్ద పుణ్య స్నానాలు ఆచరించి వేడుకల్లో పాల్గొనే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శుక్రవారం(ఫిబ్రవరి 7) ఉదయం మంగళ వాయిద్యాలతో పేద స్వస్తి వాచకములు, గణపతి పూజ, గోపూజ, పున్నవచనము, రక్షాబంధనం, పంచగవ్యపాషణం, అఖండ జ్యోతి ప్రజ్వలన, యాగశాల ప్రవేశంతో మహా కుంభాభిషేకానికి అంకురార్పణ జరిగింది. మధ్యాహ్నం 12 గంటల వరకు దేవతాస్థాపన పూజలు హెూమాలు, చండీ పారాయణం నిర్వహిస్తారు.మధ్యాహ్నం 3:30 నుండి సాయంత్రం 6 గంటల వరకు వివిధ పూజా కార్యక్రమాలు జరుగుతాయి. మరుసటి రోజు శనివారం ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు ప్రాతఃసూక్త మంత్ర పఠనం, ప్రాతఃకాల పూజలు, చండీ పారాయణం, మహా రుద్రాభిషేకం జరుగుతుంది. మధ్యాహ్నం మూడున్నర నుండి సాయంత్రం 6:30 వరకు హారతి మంత్రపుష్పం, చతుర్వేదసేవలు, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు చేస్తారు. 9వ తేదీ ఆదివారం ఉదయం అసలు ఘట్టం ఉంటుంది.. ఉదయం 7:30 నుంచి 10 గంటల వరకు ప్రాతఃకాల పూజలు రుద్ర వాహనం, జయాధులు బలి ప్రధానం, మహా పూర్ణాహుతి నిర్వహిస్తారు. ఉ దయం 10 గంటల నలభై రెండు నిమిషాలకు మహా కుంభాభిషేకం, హారతి ఆశీర్వచనం నిర్వహిస్తారు. వేద పండితులు, రుత్వికులు గోపురం పైకి ఎక్కెలా ప్రత్యేకంగా మెట్లు ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం 10:42 నిమిషాలకు కుంభాభిషేకంలో భాగంగా పీఠాధిపతులు, వేద పండితులు ప్రధాన దేవా అర్చకులు మెట్ల ద్వారా పైకి వెళ్లి అభిషేకాలు చేస్తారు. ఆలయానికి చెందిన నాలుగు గోపురాలను శుద్ధికరణ నిర్వహిస్తారని ఆలయ అధికారులు తెలిపారు.

# అద్భుతం చేసిన హైదరాబాద్ డాక్టర్లు..

హైదరాబాద్ మెడికవర్ వైద్యులు అద్భుతం చేశారు. సోమాలియాకు చెందిన ఓ యువకుడికి ల్యాబ్‌లో కృత్రిమంగా తయారుచేసిన పురుషాంగాన్ని విజయవంతంగా అమర్చారు. సదరు వ్యక్తికి నాలుగేళ్ల వయసులో సున్తీ తర్వాత ఇన్‌ఫెక్షన్ సోకింది. దీంతో పురుషాంగాన్ని తొలగించాల్సి వచ్చింది. ఆ సమయంలో వృషణాల కింద నుంచి యూరిన్ పాస్ చేసే ఏర్పాటు చేశారు. ఇప్పుడా యువకుడికి 20 ఏళ్లు. మన హైదరాబాద్ డాక్టర్లు అరుదైన సర్జరీ ద్వారా అతడికి కొత్త ఊపిరి పోశారు. మాదాపూర్‌లోని మెడికవర్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ రవికుమార్, పాస్టిక్ సర్జర్ డాక్టర్ దాసరి మధు వినయ్ కుమార్‌లు ఈ సర్జరీ తాలూకా వివరాలు వెల్లడించారుసంవత్సరన్నర ముందు జరిగిన సర్జరీ అనంతరం యువకుడు పూర్తిగా కోలుకున్నట్లు వివరించారు. తాజాగా, అంగస్తంభన కోసం పినైల్ ఇంప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. 2 ఫేజుల్లో జరిగిన ఈ చికిత్స సక్సెస్ అయిందన్నారు. 20 ఏళ్ల యువకుడికి నాలుగేళ్ల వయసులో సున్తీ జరిగిందని చెప్పారు. ఆ సమయంలో తీవ్ర ఇన్‌ఫెక్షన్ కారణంగా పురుషాంగాన్ని తొలగించినట్లు వెల్లడించారు. అయితే 18 ఏళ్ల వయసు వచ్చేప్పటికి.. యూరిన్ పాస్ చేయడంలో సమస్య రావడంతో.. అతను మెడికవర్ ఆస్పత్రికి వచ్చాడు. దీంతో డాక్టర్లు యూరిన్ సాఫీగా పాస్ అయ్యేలా సర్జరీ చేశారు. తర్వాత పురుషాంగాన్ని పునఃసృష్టించి చేయాలని డిసైడయ్యారు. తొలుత అతడి పొట్ట, తొడ వద్దగల రక్తనాళాలు, మోచేతి వద్ద కండరాన్ని సేకరించి ల్యాబ్‌లో కృత్రిమంగా పురుషాంగాన్ని సృష్టించారు. ఆ తర్వాత మైక్రోవాస్క్యులర్ సర్జరీ ద్వారా రేడియల్ ఆర్టరీ ఫోర్‌ఆర్మ్ ఫ్లాప్ పద్ధతిలో తొలుత యువకుడి ముంజేయి వద్ద పురుషాంగాన్ని రూపొందించారు. అనంతరం దానిని రక్తనాళాలకు కనెక్ట్ చేశారు. ప్రయోగం సక్సెస్ అవ్వడంతో ఏడాదిన్నర కిందట సర్జరీ చేసి దానిని వృషణాల పైభాగంలో దానిని అతికించారు. పురుషాంగం నుంచి యూరిన్ పాస్ చేసేలా గొట్టాన్ని అమర్చి%ొ% మూత్రాశయానికి కనెక్ట్ చేశారు. ఏడాదిన్నర తర్వాత.. యువకుడు స్పర్శ పొందడంతో అంగస్తంభన కోసం తాజాగా పిలైన్ ఇంప్లాంట్ చేసినట్లు డాక్టర్లు చెప్పారు. ఇప్పుడా యువకుడు మ్యారేజ్ చేసుకుని.. సంసారం జీవితం సాఫీగా గడపవచ్చని వెల్లడించారు. అయితే అప్పటి ఇన్‌ఫెక్షన్ కారణంగా వీర్యగ్రంథి డ్యామేజ్ అవ్వడంతో.. స్పర్మ్ ప్రొడ్యూస్ అయ్యే చాన్స్ లేదన్నారు. కాగా ఇన్నాళ్లు డిప్రెషన్‌లో ఉన్న ఆ యువకుడు పురుషాంగాన్ని తిరిగి పొందటంతో ఫుల్ హ్యాపీగా ఉన్నాడు. తనకు ట్రీట్మెంట్ చేసిన డాక్టర్లకు ఎమోషనల్‌గా థ్యాంక్స్ చెబుతున్నాడు. '

## శ్రీశైలం టూర్ ప్యాకేజీని ప్రారంభించిన తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్..

తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (%u+ణజ%) శ్రీశైలం వంటి పట్టణాలకు ప్రత్యేక ప్యాకేజీలను అందిస్తోంది. ఇలాంటి ప్యాకేజీల ద్వారా ఆలయ పర్యాటకులను ఆకర్షించడానికి వేసవి సెలవులపై దృష్టి సారిస్తోంది. ఇది పెద్దలకు రూ.2,999, పిల్లలకు రూ.2,392 ఖరీదు చేసే రెండు రోజుల ప్యాకేజీని రూపొందించింది. కార్పొరేషన్ అధికారుల ప్రకారం.. శ్రీశైలం టూర్ కోసం రెండు బస్సులు అందుబాటులో ఉ న్నాయి. వాటిలో ఒక ఏసీ బస్సు కూడా ఉంది. నాన్-ఏసీ బస్సు ప్యాకేజీ రూ. 2,000 (పెద్దలు), రూ. 1,600 (పిల్లలు). పర్యాటకులు రెండు రోజులు వసతి సౌకర్యంతో గడపడానికి వీలుగా ఈ ప్యాకేజీ రూపొందించారు. టూర్ ఉదయం 8:30 గంటలకు టూరిస్ట్ భవన్ నుండి ప్రారంభమవుతుంది. బస్సు %జ=ా% బషీర్‌బాగ్ వద్ద ఆగుతుంది. దీంతో అక్కడ ప్రయాణికులు ఎక్కడాల్సి ఉంటుంది. ఇది ఉదయం 9 గంటలకు బయలుదేరుతుంది. దారిలో భోజనం కోసం ఆగుతుంది. సాయంత్రం 5 గంటలకు శ్రీశైలం చేరుకుంటుంది.మార్గమధ్యలో పర్యాటకులు సాక్షి గణపతి ఆలయాన్ని సందర్శించవచ్చు. వారిని నేరుగా హెూటల్‌కు తీసుకెళ్తారు. శ్రీశైలం హెూటల్‌లో ప్రత్యేక దుప్పట్లు ఏమి అందించరు. ఎవరి దుప్పట్లు వారే తెచ్చుకోవాల్సి ఉంటుందని గుర్తించుకోండి. శ్రీశైల దర్శనం రెండవ రోజు సాయంత్రం లేదా తెల్లవారుజామున చేయాలి. అది పర్యాటకుడి ప్రాధాన్యతపై ఆధారపడి ఉంటుంది. రెండవ రోజు హెూటల్‌లో అల్పాహారం తర్వాత, పర్యాటకులు రోప్‌వే (పాతాళ-గంగా), ఫలధార, పంచధార, శిఖర, చివరకు ప్రతిష్టాత్మకమైన శ్రీశైలం ఆనకట్టను సందర్శిస్తారు. సందర్శన తర్వాత వారిని సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్‌కు తిరిగి తీసుకువస్తారు. శ్రీశైలంలో వసతి సౌకర్యం నాన్-ఏసీ. టూర్ ప్యాకేజీ బస్సు ఛార్జీలు, వసతిని మాత్రమే కవర్ చేస్తుందని అధికారులు తెలిపారు. భోజనం, ఆలయ సందర్శనలు, ఇతర ప్రదేశాలకు టిక్కెట్ల ఖర్చులను పర్యాటకులే భరించాల్సి ఉంటుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..